గవర్నర్ తమిళిసైకి శుభాకాంక్షలు

గవర్నర్ తమిళిసై కి బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని భగవంతుడిని కోరినట్లు తెలిపారు. –బాలానగర్, జనవరి 1 :

కొనసాగుతున్న వైద్య పరీక్షలు

కొండాపూర్, జనవరి 1 : కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా దవాఖానలో వైద్య పరీక్షలను కొనసాగిస్తున్నట్లు దవాఖాన సూపరింటెండెంట్ అనురాగిణి రెడ్డి తెలిపారు. వైద్య పరీక్షల్లో భాగంగా సోమవారం 263 మందికి పరీక్షలు , ఆరుగురికి కొవిడ్ పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఎలాంటి పాజిటివ్ కేసులు నమోదు కాలేదన్నారు. కొవిడ్ లక్షణాలున్న వారు తప్ప నిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సామాజిక దూరం పాటించాల్సిందిగా సూచిం చారు.

ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షల వెల్లువ



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

బాలానగర్, జనవరి 1 : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమ వారం కూకట్‌పల్లిలోని ఎ మ్మెల్యే కార్యాలయంలో ఆయ నను కలిసి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో పాటు తలపెట్టిన పనులు పూర్తి చేసుకొని లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షి స్తున్నట్లు పేర్కొన్నారు. అందరూ బాగుండాలని కోరుకుంటే వారితో పాటు మనం కూడా బాగుండటానికి ఆ దేవుడు కూడా కరుణిస్తాడని తెలిపారు.

ఎమ్మెల్యే కృష్ణారావుకు మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ సబీహబేగం

అల్లాపూర్‌లో...

అల్లాపూర్,జనవరి1: నూతన సంవత్సరం సందర్భంగా అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహబేగం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును క్యాం పు కార్యా లయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు

20 ఏండ్లుగా పదోన్నతులు రాక పెండింగ్‌లో ఉన్న భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు రాష్ట్ర భాషా పండితుల సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో పలువురు భాషా పండితులు ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏండ్ల తరబడి పదో న్నతులు రాక పదవీవిరమణ పొందుతున్నారు తప్ప ప్రమోషన్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరారు.

–బాలానగర్, జనవరి 1 :

జగన్నాథుడికి ప్రత్యేక పూజలు

జగన్నాథుడికి పూజలు చేస్తున్న హిందూ సేవా సమితి సభ్యులు

బాలానగర్, జనవరి 1 : అయోధ్య రామమందిర నిర్మాణం పను లు జరుగుతున్న నేపథ్యంలో బాలానగర్‌లో జగన్నాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం హిందూ సేవా సమితి అధ్యక్షుడు ప్రమోద్‌మోదీ ఆధ్వర్యంలో జగన్నాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసా దాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన కార్య క్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాజు, శ్రీహరి, ఆశిష్, అజయ్, గౌతం, జగన్, జాసన రాణి, నీలు, మంజు, సీమా, సంధ్య, సుజాత, మమత, చారులత, మధుమిత, స్నేహలత, మాలతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

బాలానగర్, జనవరి 1 : నిర్మాణంలో ఉన్న భవనంలో విద్యుత్‌షాక్‌కు గురై కార్మికురాలు మృతి చెందింది. ఈ సంఘటన బాలానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గౌతంనగర్‌కు చెందిన ఎల్లమ్మ (43) నాగార్జునకాలనీలో సాయి అనే కాంట్రాక్టర్ వద్ద పని చేస్తుంది. కాగా ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఊడుస్తున్న క్రమంలో అక్కడ ఉన్న విద్యుత్ వైర్లను తాకింది. దీంతో ఎల్లమ్మ కరెంట్ షాక్‌కు గురై కింద పడిపోయింది. దీంతో వెంటనే స్థానికంగా గల ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా మృతి చెందిందని వైద్యులు తెలిపారు.

క్రిస్టియన్ల సమస్యలు పరిష్కరిస్తాం

క్రిస్టియన్ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ నేత,రాష్ట్ర కార్మికనాయకులు చింతల నాగరాజు అన్నారు.కుత్బుల్లాపూర్‌లోని బేతా ళప్రే యర్ చర్చిలో సోమవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.ప్రభుత్వ సంక్షేమపథకాలను అర్హులైన క్రిస్టియన్‌లకు అందేలాకృషి చేస్తానన్నారు.అనంతరం వేడుకల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజే శారు. –దుండిగల్,జనవరి1:

క్యాలెండర్ ఆవిష్కరణ

బాలానగర్, జనవరి 1 : నూతన సంవత్స రాన్ని పురస్కరించుకొని కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండ ర్‌ను కేపీహెచ్‌బీకాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. సోమవారం కేపీహెచ్‌బీకాలనీలో నిర్వహించిన కార్యక్రమం లో 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సం వత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. అందరి ఇండ్లల్లో సంతోషాలు వెదజల్లేలా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో సలహాదారు, కమిటీ చైర్మన్ ఎర్ర నాగే శ్వర్‌రావు, జనరల్ సెక్రటరీ అజయ్‌కుమార్, సంద్ర వెంకటే శ్వర్‌రావు, గంగూరి శ్రీనివాస్‌రావు, జాస్తి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ, కేఎస్ఎస్ లైఫ్ మెంబర్స్ సభ్యులు పాల్గొన్నారు.

క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న కేపీహెచ్‌బీకాలనీ కార్పొరేటర్ శ్రీనివాసరావు

సమస్యల పరిష్కారానికి కృషి

నిత్యం అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీనియర్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) తెలిపారు. నిజాంపేట్ కార్పొరేషన్‌కు చెందిన పలుకాలనీలు,సంక్షేమ సం ఘాల నేతలు సోమవారం కేఎస్ఆర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు.ఈ సందర్భంగా వారి,వారి కాలనీల్లో నెలకొన్న సమస్యలను తెలుపగా సానుకూలంగా స్పందించిన కేఎస్ఆర్ సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానన్నారు. –దుండిగల్,జనవరి1:

ఘనంగా మహాపడి పూజ

మూసాపేట మారుతినగర్‌లో అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా పరిసర ప్రాంతాలలో అయ్యప్ప నామ స్మరణ మార్మోగింది. ఈ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్లు బాబురావు, తూ ము శ్రావణ్‌కుమార్, అయ్యప్ప భక్తులు పాల్గొ న్నారు. –బాలానగర్, జనవరి 1